గవర్నర్‌కు ఆహ్వానం

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సత్కరిస్తున్న ప్రతినిధులు

హిమాయత్‌నగర్,డిసెంబర్9: హైదరాబాద్ నగరంలో 2025 జనవరి మాసంలో నిర్వహించే రాజస్థానీ మర్వాడీ సమాజ్ రతన్ పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ సోమవారం రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజస్థానీ జాగృతి సమితి ప్రతినిధులు కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సమితి చైర్మన్ శ్రీనివాస్ సోమాని,ప్రతినిధి మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ యాభై ఏండ్లు రాజస్థానీ సమాజానికి సేవలు అందిస్తున్న వారికి పురస్కారాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రేమ్‌చంద్ మునోత్,సంజయ్‌రాఠీ, రమేష్ మోదానీ,మహేష్ పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి సోమవారం అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రీతం రాజ్,గిరిబాబు, నరేష్,నరేందర్‌రెడ్డి,గౌతమ్,దేవదాస్,నరేందర్‌రెడ్డి,సుల్తాన్,యశోదమ్మ,శీను, వెంకటేష్,శివ,కిరణ్ పాల్గొన్నారు.–బండ్లగూడ

డైనేజీ సమస్యలు లేకుండా..

మెహిదీపట్నం: డైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని కార్పొరేటర్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. సోమవారం సాయంత్రం టోలిచౌకిలో ఎన్‌పీ – 3 పైపులైన్‌నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, డిప్యూటీ ఈఈ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డైనేజీ సమస్యలు లేకుండా అభివృద్ధి పనులను చేపడుతామన్నారు.

అధికారుల అండతో అన్నీ తానై..

-వీఐపీ ఏరియాలో కాంట్రాక్టర్ వసూళ్ల పర్వం

-అనుమతి లేకుండా పనులు- ప్రశ్నిస్తే దబాయింపులు

బంజారాహిల్స్,డిసెంబర్ 9: ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడంతో పాటు జనాన్ని బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు దండుకుంటున్న ఓ కాంట్రాక్టర్ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో చక్రం తిప్పుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీఐపీలు అధికంగా ఉంటున్న ప్రాంతంలోని జలమండలి సెక్షన్‌లో గుత్తేదారుగా వ్యవహరిస్తున్న సదరు వ్యక్తి అధికారులు ఇచ్చిన చనువుతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నాడని తెలుస్తోంది. జలమండలి సెక్షన్‌లో చిన్న మరమ్మతులు, మ్యాన్‌హోళ్లలో ఏర్పడే సమస్యలు పరిష్కరించేందుకు మాత్రమే పరిమితం కావాల్సిన కాంట్రాక్టర్లు అన్ని విషయాల్లో జోక్యం చేసుకుంటూ వినియోగదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. తాను పనిచేయాల్సిన సెక్షన్‌లో కాకుండా పక్క సెక్షన్లలోకి సైతం వెళ్తూ సీవరేజ్ లైన్లను మార్చడం, అనుమతి లేకుండా రోడ్లు తవ్వి రాత్రికి రాత్రే కొత్త లైన్లు వేయించడం చేస్తున్నారు. ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే దబాయించడం పరిపాటిగా మారింది. డివిజన్ 6 పరిధిలో పనిచేస్తున్న ఓ కాంట్రాక్టర్ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, వెంగళరావునగర్ డివిజన్ల పరిధిలోకి సైతం చొచ్చుకుపోతూ స్థానిక లీడర్లతో కలిసి డబ్బులు దండుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఆరునెలలుగా రెండు సెక్షన్లకు చెందిన మేనేజర్లు అనారోగ్యంతో సెలవుమీద వెళ్లడంతో సదరు కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాట అన్నచందంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి లేకుండా సీవరేజ్ కనెక్షన్లు ఇప్పించడం, అనుమతి ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ రోడ్డు కటింగ్ అనుమతి లేకుండానే రాత్రికి రాత్రే రోడ్లను తవ్వి పనులు చక్కబెట్టేస్తున్నాడని తెలుస్తోంది.

- జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 31లో ఓ బహుళ అంతస్తుల భవనానికి సంబంధించిన సీవరేజ్ లైన్‌ను జీహెచ్ఎంసీ చెందిన వరదనీటి కాలువలో వేసి వేలాది రూపాయలు వసూలు చేసుకున్నాడని తెలిసింది.
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఓ భవనం ముందు మురుగునీరు పారుతోందని ఫిర్యాదు చేస్తే వారినే దబాయించి సమస్యకు కారణం మీరేనని, సీవరేజ్ లైన్ మూసేస్తామని బెదిరిస్తూ రిపేర్ కోసమంటూ రూ.50వేలు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. వర్షాకాలంలో సెల్లార్లలో నిండిన నీటిని తోడేస్తుంటే అక్కడకు చేరుకుని మోటర్ సామగ్రిని సీజ్ చేస్తున్నామని బెదిరించడం, అందినకాడికి దండుకోవడం చేస్తుంటారని ఆరోపణలు ఉన్నాయి.
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఆయనకు సంబంధం లేకున్నా అక్రమంగా రోడ్లను తవ్వి సీవరేజ్ లైన్లు వేయిస్తుంటాడని, కొంతమంది స్థానిక జలమండలి అధికారుల అండదండలతోనే సదరు కాంట్రాక్టర్ చెలరేగి పోతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. జలమండలి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లో ఇటీవల సీవరేజ్ లైన్ వేసిన దృశ్యం

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు

మణికొండ, డిసెంబర్ 9: అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ వెల్లడించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దోమల బెడద కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై కౌన్సిలర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్కాపూర్, వెంకటేశ్వర కాలనీలతో పాటు మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాలు దోమలకు నిలయాలుగా మారాయన్నారు. అధికారులు స్పందించి ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, షేక్ ఆరీఫ్, యాలల కిరణ్, బొడ్డు శ్రీధర్, సుమ, ప్రసాద్, కుమార్, అహ్మద్, షమీం, అహ్మద్, సాయి తదితరులున్నారు.

ఆర్కిటెక్చర్ సైన్స్ ఆర్ట్స్‌కు ఇన్‌చార్జీ వీసీగా గంగాధర్

ఆర్కిటెక్చర్ సైన్స్ ఆర్ట్స్‌కు ఇంచార్జీ వీసీగా గంగాధర్‌ను నియమించడంపై బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఇన్‌చార్జి వీసీ కాకుండా పూర్తి వీసీగా నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రమాదేవి, అగ్రికల్చరల్ బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు పి. భిక్షపతి,నాయకులు మల్లయ్య, యాదగిరి, మోహన్ కృష్ణ , దేవేందర్, మధుసూదన్, పాల్గొన్నారు. – వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 9

హిమాయత్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌లో పరిధిలో అక్రమాలు

పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో మట్టిపోసి చదును చేస్తున్న అక్రమార్కులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 9 : హిమాయత్‌సాగర్ చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో కొందరు అక్రమార్కులు మట్టిని పోసి చదును చేస్తు ఆక్రమిస్తున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కోత్వాల్‌గూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 54లో కొందరు వ్యక్తులు తమ భూములనట్లుగా మట్టిని తోడుకుపోతున్నారు. అనంతరం ప్లాట్లు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చెరువును ఆక్రమించి నిర్మాణాలు జరుగుతున్నా.. అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో మాత్రం అలసత్వం కనినిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను కోరుతున్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్‌పాండే తదితరులు

హిమాయత్‌నగర్,డిసెంబర్9: దేశంలో రోజు రోజుకు ప్రైవేట్ రంగం విస్తరిస్తున్న తరుణంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఏఐడీఆర్ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ పాండే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం హిమాయత్ నగర్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగ సంస్థలు ప్రభుత్వాల నుంచి పలు రాయితీలు పొందు తున్నప్పటికీ రిజర్వేషన్ విధానాలు లేకపోవడంతో దళితులకు ప్రాధాన్యత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దళితులు,ఆదివాసులపై దాడులను మరింత తీవ్రతరం చేసిందని ఆరోపించారు. 2025 జనవరి 5 నుంచి 7వరకు హైదరాబాద్‌లో జరిగే జాతీయ మహాసభలో పలు అంశాలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐడీఆర్ఎం రెండో జాతీయ మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ఎం. బాల నరసింహ, దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యేసు రత్నం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,నగర అధ్యక్షుడు ఆరుట్ల రాజ్‌కుమార్,నగర ప్రధాన కార్యదర్శి జె.కుమార్, నాయకులు జి.లక్ష్మీ నారాయణ, కె.సహదేవ పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మణికొండ, డిసెంబర్ 9: గండిపేట మండల పరిధిలో మూడు రోజుల పాటు సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సూచించారు. గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ, నార్సింగి మున్సిపాలటీ పరిధిలోని క్రీడాకారులకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 12 వరకు బండ్లగూడలోని డాన్ బాస్కో స్కూల్‌లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, యోగా తదితర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9440231217, 88977 22301లలో సంప్రదించాలని కోరారు.

అయ్యప్ప స్వామి దేవాలయానిక విరాళం అందజేత

శంషాబాద్ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయానికి మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి భక్తుడు బుర్కుంట సంజీవ సోమవారం రూ. 51వేలు ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండిగోపాల్‌యాదవ్, కౌన్సిలర్ అజేయ్, బుర్కుంట నాగేష్,దేవేందర్, లడ్డురెడ్డి, అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఉన్నారు. – శంషాబాద్ రూరల్, డిసెంబర్ 9



వజ్రోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగే వజ్రోత్సవాలకు హాజరు కావాలని వీసీ జానయ్య సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, రైతు , వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మెన్ ఎం. కోదండ రెడ్డి తదితరులను ఆహ్వానించారు. – వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 9

బస్తీలో సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ శరత్‌చంద్రకు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని సమర్పిస్తున్న కౌన్సిలర్ వందననాగేష్

మణికొండ, డిసెంబర్ 9: మణికొండ మున్సిపాలిటీ 4వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్ వందనా నాగేష్ కోరారు. సోమవారం వార్డులో ఉన్న సమస్యలపై మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్, కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద నీటి ముంపునకు గురవుతున్న హుడా కాలనీ ఎంఐజీ నివాస గృహ సముదాయంలో శ్రీజ ఫుడ్స్ వద్ద, వైఎస్ఆర్ చర్చి ఎదురుగా తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.

- డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు అభివృద్ధి పనులు పునప్రారంభించాలని, కరూర్ వైశ్య బ్యాంక్ రోడ్డు, సర్దార్ పటేల్ పార్కు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు.
- మహాత్మా గాంధీ పార్కు అభివృద్ధికి అవసరమైన అనుమతులు, నిధులు కేటాయించాలన్నారు.
- భాగ్యలక్ష్మి కాలనీ రోడ్డు నెంబర్ 3, 4లో సీసీ రోడ్డు వేయాలన్నారు.
- సర్దార్ పటేల్ పార్కులో ఓపెన్ జిమ్ మ్యాట్ చేయించాలని, కోతులు కాలనీల్లో సంచరిస్తూ ప్రజలను గాయాల పాలు చేస్తున్నాయని వీటి బెడద నుంచి ప్రజలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షులు వాహిద్ ఖాన్, కోశాధికారి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహణ కార్యదర్శి పి.ఎస్.ఎన్.మూర్తి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్‌బాబు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి రామ్‌చందర్, కోశాధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేత

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య, తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 9 : మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తన సొంత డబ్బులను పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చింతల్ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు కోరిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నర్సింహారావు, మాజీ ఉప సర్పంచ్ రాజుతో పాటు పలువురు ఉన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్/ఐడీ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

డైనేజీ పనులు పరిశీలన

మెహిదీపట్నం: వానలు కురిసినపుడు సమస్యలు తలెత్తకుండా అధికారులు నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్లలో డైనేజీ మరమ్మతులు చేపట్టారు. సోమవారం పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌తో కలిసి పరిశీలించారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యాన విద్యకు అధిక ప్రాధాన్యం

–డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా. రాజశేఖర్

ఉద్యానవన కార్యక్రమంలో కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా. రాజశేఖర్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 9 : ఉద్యాన విద్యకు దేశ వ్యాప్తంగా అధిక ప్రాధాన్యత ఉందని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా. రాజశేఖర్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో నూతనంగా బీఎస్సీ హార్టికల్చర్ తొలి సంవత్సర విద్యార్థులకు దీక్షారంభ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన విద్యకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనతి కాలంలోనే ఈ ప్రాంతంలో ఉద్యాన రంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. ఈ ప్రాంత నేలలు, వాతావరణ పరిస్థితులకు తోడుగా సాగు నీరు రావడం,భూగర్భ జలాలు పెరగడంతో పదేళ్లలో ఉద్యాన పంటల సాగు , దిగుబడి పెరిగిందన్నారు. ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని గుర్తుచేశారు. తాజాగా పూలు, కూరగాయలతో పాటు, అధిక పోషకాలు, డిమాండ్ గల కివీ, డ్రాగన్‌ఫ్రూట్, అంజీరా,ద్రాక్ష, అరటి, తదితర పంటలను సైతం సాగుచేసి అధిక దిగుబడులు , లాభాలు పొందుతూ ఇతర నిరుద్యోగులకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారన్నారు . ఉద్యాన విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానాన్ని ప్రారంభిచామని ,విద్యార్థులకు తరగతిలో చదువుతో పాటు, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని సరైన ప్రణాళికను నిర్ణయించుకుని , కష్టపడుతూ , అనుకున్నది సాధించాలని సూచించారు.

ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ , పీహెచ్‌డీలతో పోస్టు హార్వెస్టు టెక్నాలజీ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిపూర్ణమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఇన్‌చార్జి డా. కళాధర్ బాబు, డా. ప్రీథమ్, అశ్విన్‌కుమార్, డా. హర్షిత, శ్రీనివాస్, సంతోషిణి, లావణ్య, మమత, జన్ని, శ్రీరాములు విద్యార్థులు , బోధన , బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను విస్మరించిన కేంద్రం

హిమాయత్‌నగర్,డిసెంబర్9: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ ఆరోపించారు.సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం,అధిక ధరలు,పేదరికం,పరిశ్రమల మూసివేతలు,బ్యాంకుల రుణాల ఎగవేతదారులు పెరిగారే తప్ప ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.లోకల్ క్రికల్స్ అనే స్వచ్ఛంద సంస్థ దేశంలోని 159 జిల్లాలోని 18 వేల మంది వ్యాపారులను సంప్రదించి ఏడాది కాలంగా సర్వేచేసి నివేదికను విడుదల చేసిందని తెలిపారు.మోదీ ప్రభుత్వ హయాంలో దేశంలో అవినీతి, అక్రమాలు పెరిగాయనే విషయం బయటపడిందన్నారు. అవినీతిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాటలకే పరిమితమయ్యాడు తప్ప ఆచరణలో మాత్రం శూన్యమన్నారు.

సమస్యను పరిష్కరించండి

అంబర్‌పేట: బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్‌ను ఆనుకొని ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ నాలా నుంచి వస్తున్న మురుగునీరు, చెట్లకొమ్మల ద్వారా పరిసర ప్రాంతాల్లోని ఇండ్లలోకి పాములు వస్తున్నాయని బస్తీవాసులు వాపోతున్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి ఓయూ రిజిస్ట్రార్ నరేశ్ రెడ్డిని సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బస్తీవాసులు సతీశ్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా..

కాచిగూడ : ప్రజల అండదండలతో అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే హయాం అంబర్‌పేట నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ పైపులైన్ల సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం అనేక సమస్యలు పుట్టుకొస్తున్నాయని మండిపడ్డారు. నింబోలిఅడ్డా రామకృష్ణ దవాఖాన సమీపంలోరూ.12 లక్షలతో నూతన తాగునీటి పైపులైన్ పనులను సోమవారం కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు ప్రారంభించారు.

కురుమల ఐకత్యను చాటుదాం

14న జరిగే ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమలు తరలిరావాలి

గండిపేట మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఈదుల కంటి యాదయ్య

మణికొండ,డిసెంబర్ 9 : కురుమల ఐకత్యను సాటేందుకు సమాయతం కావాలని గండిపేట మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఈదుల కంటి యాదయ్య కురుమ పిలుపునిచ్చారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప,మలన్న దేవాలయ ప్రాంగణంలో సోమవారం గండిపేట మండల కురుమ సంఘం క్రీయాశీల పదాధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆత్మగౌరవ భవనాన్ని డిసెంబర్ 14న సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యతో కలిసి ప్రారంభించి కురుమలకు అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గండిపేట మండలం పరిధిలోని 14గ్రామల నుంచి కురుమలు తమ కుటుంబ సభ్యుల సమ్మేతంగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి దొబ్బ భాస్కర్‌కురుమ,నార్సింగి టీసీసీఎస్ చైర్మన్ తోల్‌కంటి కృష్ణ కురుమ,మణికొండ బీజేపీ అధ్యక్షుడు బీరప్ప కురుమ,కురుమ సంఘం ప్రతినిధులు పెద్ద శ్రీరాములు దొబ్బ లక్ష్మణ్,దొడ్డి లక్ష్మన్,లక్ష్మయ్య,బట్ట మహేష్,న్యాయవాది లక్ష్మణ్, జొన్నాడ భిక్షపతి,దుద్దాల రమేష్‌కుమార్,దుద్దాల విఠల్,డాకురి వంశీధర్, దుద్దల అశోక్,దుద్దాల అజయ్‌కుమార్, ప్రశాంత్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనాపరమైన పదవుల నియామకం

ప్రొఫెసర్ లింగప్పకు నియామక పత్రం అందజేస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 9: ఓయూలో పలు పరిపాలనా పరమైన పదవుల నియామకాన్ని చేపట్టారు. ఓయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ప్రొఫెసర్ లింగప్ప, సెంటర్ ఫర్ మైక్రోబియల్ అండ్ ఫర్మంటేషన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ భీమా, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ హమీదాబీ, సెంటర్ ఫర్ బయోడైవర్సిటీ అండ్ కన్జర్వేషన్ స్టడీస్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శ్రీనివాసులు, జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, సెంటర్ ఫర్ ప్రోడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్ అండ్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ శివరామకృష్ణ, సెంటర్ ఫర్ ఆర్టి